బుధవారం 04 సెప్టెంబర్ 2024

ఈ-పేపర్ తెలుగు డైలీ

# ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/




విలేకరులు కావలెను

RNI NO T/TG/2024/1093

Cell : 7013794396

అతితక్కువ కాలంలో 65వేలకు పైగా రీడర్ల మనసు దోచుకున్న ఇయ్యాల్టి న్యూస్ లోకల్ 2 గ్లోబల్ ... ఈ పేపర్ డైలీ పత్రికలో పని చేయుటకు తెలంగాణ వ్యాప్తంగా విలేకరులు కావలెను. కనీస విద్యార్హత కలిగి జర్నలిజంపె ఆసక్తి, తెలుగులో టైప్ చేయగలవారై ఉండాలి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలతో పాటు అన్ని మండలాల వారిగా విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత.. ఆసక్తి ఉన్న వారు వెంటనే సంప్రదించండి.

OFFICE ADDRESS
RRR MEDIA, PATELNGAR, AMBARPET, HYD-500013
email id.ramannews9@gmail.com





ఖమ్మంలో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్... పువ్వాడ అజయ్ కారు ధ్వంసం..

2లో



అరవింద్ కేజ్రీవాల్‌కు మళ్లీ షాక్.. సెప్టెంబర్ 11 వరకు కస్టడీ పొడిగింపు..!..

3లో



బ్రూనై లో ప్రధాని మోదీ పర్యటన..ఘన స్వాగతం పలికిన క్రౌన్ ప్రిన్స్..

3లో



రేప్ చేస్తే మరణశిక్ష.. "అత్యాచార నిరోధక బిల్లు"కి బెంగాల్ అసెంబ్లీ ఆమోదం..

3లో

# వరదల వల్ల సర్వం కోల్పోయిన ప్రజలకు అండగా ఉంటాం

## సీఎం రేవంత్ రెడ్డి



**ఇయ్యాల్టి న్యూస్, మహబూబాబాద్, సెప్టెంబర్ 3:** తెలంగాణలో గత శనివారం, ఆదివారం కురిసిన వర్షాలకు రాష్ట్రంలోని ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాలకు భారీ వరద సంభవించింది. ఈ జిల్లాల్లోని చాలా గ్రామాలు వరద ముంపునకు గురయ్యారు. మరోవైపు పలుచోట్ల వాగులు, చెరువులు పొంగిపొర్లాయి. వాగులు ఉద్ధృతంగా ప్రవహించడంతో వరద రహదారులు, వంతెనలపైకి చేరి చాలా ప్రాంతాల్లో అవి దెబ్బతిన్నాయి. ఈ క్రమంలోనే మహబూబాబాద్ జిల్లాలోని ఆకేరు వాగుపై వంతెన కూడా దెబ్బతింది. మహబూబాబాద్ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం పర్యటించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి అక్కడ జరిగిన నష్టాన్ని పరిశీలించారు. పురుషోత్తమాయ గూడెంలో పర్యటించిన ఆయన ఆకేరు వాగుపై దెబ్బతిన్న వంతెన వద్దకు వెళ్లారు. అనంతరం సీతారాం నాయక్ తండాలో వరద బాధితులను పరామర్శించారు. సీఎం వెంట మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, అధికారులు ఉన్నారు. అనంతరం వరద నష్టంపై మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో సీఎం సమీక్ష నిర్వహించారు. మొదట కలెక్టరేట్‌లో ఫొటో ప్రదర్శనను తిలకించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ తర్వాత మంత్రులు, అధికారులతో కలిసి సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహబూబాబాద్ జిల్లాలో అత్యధిక వర్షపాతం నమోదైంది. ఎన్ని చర్యలు చేపట్టినా కొంత ప్రాణనష్టం జరిగింది. ప్రభుత్వ ఆస్తులు దెబ్బతినడం చాలా బాధాకరం. సచివాలయం నుంచి ఎప్పటికప్పుడు సమీక్షిస్తూనే ఉన్నాను. మహబూబాబాద్‌లో నలుగురు మృతి చాలా బాధాకరం. దాదాపు 30 వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది అని అన్నారు.



## ఖమ్మంలో ఆక్రమణల వల్లే భారీ వరదలు.. ప్రభుత్వ ముందుచూపు వల్లే ప్రాణ నష్టం తగ్గింది: సీఎం రేవంత్

**ఇయ్యాల్టి న్యూస్, ఖమ్మం, సెప్టెంబర్ 3:** ఆక్రమణల వల్లే ఖమ్మంలో భారీగా వరదలు వచ్చాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మున్నేరు రిటైనింగ్ వాల్ ఎత్తు పెంపుపై ఇంజినీర్లతో చర్చిస్తామని చెప్పారు. సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్స్ ద్వారా గుర్తించి ఆక్రమణలు తొలగించామని. 75 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా 4 సెం.మీ వర్షం పడిపోయింది. ప్రభుత్వ ముందుచూపు వల్లే ప్రాణ నష్టం తగ్గిందని వివరించారు. ఖమ్మంలో మీడియా ప్రతినిధులతో సీఎం చిట్‌చాట్ చేశారు. వరదలపై మాజీ మంత్రి హరీశ్ రావు ఇష్టారీతిన మాట్లాడుతున్నారు. భారాస నేత పువ్వాడ ఆక్రమణలపై హరీశ్ స్పందించాలని సూచించారు. ఆక్రమించిన స్థలంలో పువ్వాడ ఆసుపత్రి కట్టారని.. వాటిని తొలగించాలని హరీశ్ చెప్పాలని సూచించారు. వరద సాయం కోసం కేంద్రానికి లేఖ రాసినట్లు సీఎం చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల సాయం ప్రకటించారు.

## ఇయ్యాల కూడా తెలంగాణలో భారీ వర్షాలు..

### హెచ్చరికలు జారీ చేసిన ఐఎండీ



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 3:** తెలంగాణలో మరోసారి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. పలు జిల్లాల్లో బుధవారం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురవనున్నట్లు తెలిపింది. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, వరంగల్, హన్మకొండ, జనగాం జిల్లాల్లో భారీ వర్షాలు పడ్డాయని ఐఎండీ తెలిపింది. ఇక బుధవారం ములుగు, జయశంకర్ భూపాలపల్లి, మంచిర్యాల, ములుగు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని.. ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. కాగా మధ్య విధర్భ ప్రాంతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రస్తుతం బలహీనపడి పశ్చిమ విధర్భ పరిసర ప్రాంతాల్లో కేంద్రీకృతమైందని ఐఎండీ పేర్కొంది. ఉపరితల ఆవర్తనం సముద్ర మట్టం నుండి 3.1కిమీ నుండి 5.8కిమీల వరకు ఏర్పడిందని.. దీనివలన మరిన్ని రోజులు రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణశాఖ అంచనా వేసింది.

## తెలంగాణ సర్కార్ మరో కీలక నిర్ణయం.. ఆ 51 గ్రామాలు మున్సిపాలిటీలో విలీనం

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 3:** తెలంగాణ సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకున్నది. ఔటర్ రింగ్ రోడ్(ఓఆర్ఆర్) పరిధిలోని 51 గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీలో విలీనం చేసింది. ఈ మేరకు మంగళవారం గెజిట్ విడుదల చేసింది. కేబినెట్ సబ్ కమిటీ సిఫార్సులతో ఈ నిర్ణయం తీసుకున్నది. తక్షణమే గెజిట్ అమల్లోకి వస్తుందని విడుదల చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. ప్రభుత్వ నిర్ణయంతో మేడ్చల్ మున్సిపాలిటీలోకి, దమ్మాయిగూడ మున్సిపాలిటీలోకి, పోచారం మున్సిపాలిటీలోకి, ఘట్కేసర్ మున్సిపాలిటీలోకి, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోకి, అమీన్‌పూర్ మున్సిపాలిటీలోకి, తెల్లాపూర్ మున్సిపాలిటీలోకి 51 గ్రామాలు విలీనం కానున్నాయి. దీంతో ఇప్పటివరకు పంచాయతీ అధికారుల చేతుల్లో ఉన్న రికార్డులు ఇక మున్సిపల్ అధికారుల చేతుల్లోకి వెళ్లనున్నాయి.

## బీజేపీ సభ్యత్వ కార్యక్రమం వాయిదా వేస్తున్నాం

### కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి




**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 3:** రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో బీజేపీ సభ్యత్వ కార్యక్రమం వాయిదా వేసుకున్నామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. దురదృష్టవశాత్తూ కొందరు ప్రాణాలు కోల్పోయారని.. రాష్ట్రంలో వర్ష పరిస్థితులపై మోదీ, అమిత్ షా రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడారని వెల్లడించారు. కేంద్రం ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపించిందన్నారు. కేంద్ర హోంసెక్రటరీ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో రెగ్యులర్‌గా టచ్‌లో ఉన్నారని చెప్పారు. అవసరం అయిన సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు. దెబ్బతిన్న జాతీయ రహదారులను వెంటనే మరమ్మతులు చేయాలని ప్రధాని కార్యాలయం ఆదేశించిందని కిషన్ రెడ్డి తెలిపారు. ఖమ్మం ప్రాంతంలో దెబ్బతిన్న రోడ్లు, రైల్వే ట్రాక్‌లు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కేంద్రం ఆదేశించిందన్నారు.



## వరద బాధితుల కోసం కదిలిన ఉద్యోగ జేఏసీ.. విరాళంగా రూ.130కోట్లు

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 3:** తెలంగాణ వరద బాధితుల క్షేమం కోసం రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ పక్షాన సాయం చేయడానికి ముందుకు వచ్చింది. అందుకు ముఖ్యమంత్రి సహాయనిధికి తమ ఒకరోజు మూలవేతనాన్ని ఉద్యోగులు ప్రకటించారు. దాదాపు రూ.130 కోట్లను అందజేస్తూ జేఏసీ ఛైర్మన్? జగదీశ్?, సెక్రటరీ జనరల్? ఎల్లూరి శ్రీనివాస్ రావు, రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, టీఎన్జీవో ప్రధాన కార్యదర్శి ముజీబ్? తీర్మానం చేశారు. ఇటీవల తెలంగాణ వ్యాప్తంగా భారీగా వర్షాలు, తుఫాను ప్రభావానికి తమ వంతు ఒకరోజు బేసిక్? పేను ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా ప్రకటించుతున్నట్లు జేఏసీ ప్రతినిధులు తెలిపారు. వర్షాలకు ప్రజల ప్రాణాలకు భారీగా హాని కలిగించే రీతిలో వరదలు సంభవించాయని, పంట, ఆస్తి నష్టం జరిగిందని అన్నారు. తెలంగాణ ప్రజలు వేల కోట్ల నష్టాన్ని చవిచూశారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్, నాల్గో తరగతి ఉద్యోగులు ఒక రోజు మూలవేతనం మొత్తాన్ని సెప్టెంబర్ నెల జీతం నుంచి ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేయనున్నట్లు వెల్లడించారు. దీనికి సంబంధించిన పత్రాన్ని మహబూబాబాద్?లో సీఎం రేవంత్?ను కలిసి ఇవ్వనున్నారు.



## ఏడుపాయల ఆలయం వద్ద మంజీరా నది ఉగ్రరూపం

**ఇయ్యాల్టి న్యూస్, మెదక్, సెప్టెంబర్ 3:** మెదక్ జిల్లాలోని ఏడు పాయల ఆలయం వద్ద మంజీరా నది ఉగ్రరూపం దాల్చింది. అమ్మవారి గర్భగుడిలోనికి మంజీరా వరద ప్రవేశించింది. మంజీరా బ్యారేజ్ గేట్లు ఓపెన్ చేయడంతో భారీగా వరద వచ్చింది. అమ్మవారి ఆలయాన్ని మంజీరా ఏడు పాయలు చుట్టుముట్టాయి. గర్భగుడి మూసేయడంతో రాజగోపురంలో ఉత్సవ విగ్రహానికి అమ్మవారు పూజలు అందుకుంటున్నారు. గత కొన్ని రోజులుగా భారీగా వర్షాలు కురవడంతో మంజీరా బ్యారేజ్ నిండుకుండలా మారగా.. గేట్లను ఓపెన్ చేశారు. ఈ క్రమంలోనే మెదక్‌లోని ఏడుపాయల వనదుర్గా భవాని ఆలయం జలదిగ్బంధంలో చిక్కుకుంది. ఇప్పటికే అమ్మవారి ఆలయం చుట్టూ మంజీరా నది ఉగ్రరూపం దాల్చింది. అమ్మవారి పాదాలను తాకుతూ ఏడు పాయలుగా చీలిపోయి ఆలయం ఎదుట పరవళ్లు తొక్కుతోంది. వరద ఉధృతి తగ్గిన తర్వాత యధావిధిగా భక్తులకు దర్శనం కల్పిస్తామని ఆలయ ఈవో తెలిపారు. వరదల కారణంగా మంజీరాలో మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని అధికారులు సూచించారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు వనదుర్గ ప్రాజెక్టు వైపు వెళ్లకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఆస్తి, ప్రాణ నష్టం వివరాలను ఈ వారాంతంలోగా సమర్పించాలి..: సీఎస్



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 3:** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన ఆస్తి, ప్రాణ నష్టం వివరాలను ఈ వారాంతంలోగా సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టం అంచనా వేయడంపై సచివాలయంలో వివిధ శాఖల కార్యదర్శులు, హెచ్ఓడీలతో సీఎస్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇప్పటికీ అనేక జిల్లాల్లో వరదలు, వానలు తగ్గుముఖం పట్టలేదని సీఎస్ పేర్కొన్నారు. జరిగిన నష్టాన్ని వెంటనే అంచనా వేయడానికి సంబంధిత శాఖల బృందాలను క్షేత్ర స్థాయికి పంపి, తగు జీపీఎస్ కోఆర్డినేట్‌లతో సహా సమర్పించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతీ జిల్లాలో స్టేట్ డిజాస్టర్ మేనేజ్మెంట్ బృందాలను ఏర్పాటు చేయడానికి కావాల్సిన నిధులు, సిబ్బంది, పరికరాల వివరాలు వెంటనే సమర్పించాలన్నారు. ఈ వర్షాలు, వరదల వల్ల ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా వెంటనే తగు చర్యలు చేపట్టాలని సీఎస్ శాంతికుమారి ఆదేశించారు.

హైదరాబాద్, రాజన్న సిరిసిల్ల, మహబూబ్ నగర్, జనరల్

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL


https://epaper.eyyaltynews.com/

బుధవారం 04 సెప్టెంబర్ 2024



## తెలంగాణ విద్యా కమీషన్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 3** : తెలంగాణలో విద్యా కమిషన్ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రి ప్రైమరీ నుంచి ఉన్నత విద్య వరకు సమగ్ర పాలసీ తయారీకి కమీషన్ ఏర్పాటు చేసిన ప్రకటనలో సూచన. చైర్మన్, ముగ్గురు సభ్యులతో విద్యా కమిషన్ ఏర్పాటు చేయనున్నారు. కమీషన్ చైర్మన్, సభ్యులను త్వరలో నియమించనున్నట్టు ప్రభుత్వం ప్రదర్శించింది. విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకురాబోతున్నట్టు ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల స్పష్టం చేశారు. ఇందులో భాగంగా విద్యాకమిషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.




## ముందస్తు చర్యలతో అంబర్‌పేటలో ముంపు సమస్య తప్పింది:ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 3 :** గత ఐదేండ్లుగా అంబర్‌పేట నియోజకవర్గ వ్యాప్తంగా పక్కా ప్రణాళికతో రూ.కోట్లాది వ్యయంతో వరద నీటి పైప్ లైన్ల పనులు ప్రక్షాళన చేయండతో అంబర్ పేటలో ముంపు సమస్య తప్పిందని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. మంగళవారం గోల్నాక డివిజన్ శాంతినగర్‌లో స్థానిక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ తో కలసి రూ.7లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేస్తోన్న డ్రైనేజీ పైప్ లైన్ పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం బస్తీలో కలియతిరుగుతూ స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..అంబర్ పేట నియోజకవర్గ వ్యాప్తంగా మౌలిక సదుపాయల కల్పనకు తాము అధిక ప్రాధన్యత ఇచ్చామన్నారు. వరద నీటి పైప్ లైన్లు, డ్రైనేజీ పైప్ లైన్లు, రహదారుల ఆధునీకరణ, పార్కుల సుందరీకరణ, కమ్యూనిటీ హాల్ల ఏర్పాటు తదితర అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు.



గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు రాష్ట్రాన్ని, హైదరాబాద్ నగరాన్ని అతలాకుతలం చేశాయని అన్నారు.అయినా మందుస్తుగా తీసుకున్న చర్యలతో అంబర్ పేట నియోజకవర్గ వ్యాప్తంగా పెద్దగా ఎలాంటి ముంపు సమస్య ఏర్పడలేదన్నాని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బస్తీ వాసులతో పాటు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు రండి..

### ఏపీ సీఎం చంద్రబాబు పిలుపు

**ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, సెప్టెంబర్ 3 :** ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాలు, వరదలు అతలాకుతలం చేశాయి.. ముఖ్యంగా ఉమ్మడి కృష్ణా జిల్లాతో పాటు గుంటూరు జిల్లాపై తీవ్ర ప్రభావాన్ని చూపాయి.. ఇప్పటికీ విజయవాడలోని చాలా కాలనీలను వర్షపునీరు వీడలేదు.. ఈ నేపథ్యంలో.. వరద బాధితులను ఆదుకునేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ప్రభుత్వం పిలుపునిచ్చింది.. బాధితులకు ఏ రూపంలోనైనా సాయం అందించాలని కోరారు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. స్వచ్ఛందంగా ఆహారం ఇవ్వదలచిన దాతల కోసం ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో ప్రత్యేక పాయింట్ ఏర్పాటు చేశామన్నారు.. ఇక, ఆహారం అందించే దాతలను కో-ఆర్డినేట్ చేసుకునే బాధ్యతను ఐఏఎస్ మనజీర్ కు అప్పగించారు.. స్వచ్ఛందంగా ముందుకొచ్చే దాతలకు మరింత సమాచారం అందించేందుకు 79067 96105 నెంబర్ ఏర్పాటు చేసింది ప్రభుత్వం.. కాగా, కృష్ణా




జిల్లాను వర్షాలు, వరదలు ముంచెత్తాయి. కాలనీలకు కాలనీలే మునిగిపోయాయి. లక్షల మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్నారు. బెజవాడ పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. వరద నీరు ఇళ్లలోకి చేరడంతో.. కొందరు పైఅంతస్థుల్లో తలదాచుకుంటున్నారు. మరికొందరు ఇళ్లను వదిలేసి.. సమీప ప్రాంతాల్లోని బంధువుల ఇళ్లకు వెళ్తున్నారు. అజిత్ సింగ్ నగర్, కండ్రిగ ప్రాంతాలను వరద ముంచెత్తింది. ట్రాక్టర్లు, ప్రొక్లెయినర్లతో వరద బాధితులను తరలిస్తున్నాయి. దశాబ్దాల తర్వాత ప్రజలు ప్రత్యక్ష నరకాన్ని చూస్తున్నారు. విజయవాడను రికార్డు స్థాయి వర్షాలే ముంచేశాయి. భారీ వానతో విజయవాడ.. దాని పరిసర ప్రాంతాలన్నీ నీళ్లలో మునిగిపోయాయి.

## అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలకు కృషి చేస్తాం:మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 3 :** అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇచ్చే విధంగా కృషి చేస్తానని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస రెడ్డి అన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యపై ఇప్పటికే పలు మార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళడం జరిగిందని, త్వరలో కొత్త పాలసీ రూపకల్పన ద్వారా అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తామని చెప్పారు. గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య, కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ తో పాటు పలువురు ప్రతినిధులు మంగళవారం మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డిని కలిసి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య, తమ సొసైటీ విషయాలపై చర్చించారు. గ్రేటర్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. తమ సొసైటీ 2008 లో ఏర్పడిందని, అప్పటి నుంచి మూడు దఫాలుగా జర్నలిస్టుల నుంచి సభ్యత్వం తీసుకోవడం జరిగిందని, ప్రస్తుతం సొసైటీలో 1300 మంది సభ్యులున్నారని అధ్యక్షుడు మామిడి సోమయ్య వివరించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వివిధ పత్రికలు,ఛానెళ్ళలో పని చేస్తున్న సీనియర్ జర్నలిస్టులు చాలా ఏళ్లుగా ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ఇదిలా ఉండగా మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్న ఆలోచన ప్రభుత్వానికి ఉందని, అయతే ఏ విధంగా ఇవ్వాలన్న విషయంలో కసరత్తు చేయాల్సి ఉన్నందున దీనికి కొంత సమయం పడుతుందని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ ఉన్న 1300 మంది జర్నలిస్టుల అర్హత, సీనియారిటీ ప్రకారం లిస్టు సమర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులు యర్రమిల్లి రామారావు, కరుణాకర్, అంజిరెడ్డి, నాగవాణి, టి. శాంతి తదితరులు పాల్గొన్నారు.

## శభాష్ పోలీసన్న..

### సిరోల్ ఎస్సై నగేష్ ను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి



**ఇయ్యాల్టి న్యూస్, వరంగల్, సెప్టెంబర్ 3** :మహబూబాబాద్, ఖమ్మం జిల్లాలో భారీ వర్షాలతో వరదలు పోటెత్తాయి. దీంతో అధికారులు, పోలీసులు పగలు రాత్రి అని తేడా లేకుండా సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. ప్రజలకు అవసరమైన సహాయం చేస్తూ.. వారిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.. ఈ క్రమంలో మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం సీతారాం తండాలో వరదల్లో చిక్కుకున్న 40 కుటుంబాలను పోలీసులు కాపాడారు.. వారిని సకాలంలో రక్షించి సురక్షిత ప్రాంతాలకు తరలించారు.. అంతేకాకుండా.. చాలా మందికి ఆహారం సమకూర్చారు.. దీంతో మహబూబాబాద్ జిల్లాలోని పోలీస్ అధికారులను ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి సన్మానించి ప్రశంసించారు. మహబూబాబాద్ లో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి.. అధికారులను అభినందించారు. సీతారాం తండాలో వరదల్లో చిక్కుకున్న వారిని ప్రజలను ఒడ్డుకు చేర్చడంలో కీలక భూమిక నిర్వహించిన మహబూబాబాద్ జిల్లాలోని సిరోల్ ఎస్.ఐ సిహెచ్ నగేష్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు.. ఈ సందర్భంగా శాలువా కప్పి శభాష్ అంటూ అభినందిచారు.



## ఈ నెల 7నుంచి గణేష్ నవరాత్రుల ఉత్సవాలు..

### 17 న నిమజ్జనం:భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 3** :భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి బాగ్ అంబర్ పేట డివిజన్ కన్వీనర్ చుక్క జగన్ అధ్యక్షతన మంగళవారం రామకృష్ణనగర్ లో గణేష్ మండప నిర్వహకులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు డాక్టర్ ఎన్. గౌతమ్ రావు, అంబర్ పేట అసెంబ్లీ భాగ్యనగర్ గణేష్ సమితి కన్వీనర్ జి.ఆనంద్ గౌడ్ తదితరులు హాజరై మాట్లాడుతూ... ఈ నెల 7వ తేదీన ప్రారంభమయ్యే గణేష్ నవరాత్రి ఉత్సవాలు 17 వ తేదీన అనంత చతుర్దశి రోజున సామూహిక నిమజ్జన కార్యక్రమంతో ముగుస్తాయని తెలిపారు.పిల్లలలో భక్తి భావాలు పెంపొందించే విధంగా ఘనంగా నవరాత్రులు జరుపుకొని హిందువుల ఐక్యతను చాటాలని వారు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఉత్సవ సమితి అసెంబ్లీ కో కన్వీనర్స్ పి.గోవర్ధన్ రెడ్డి , డాక్టర్ పాండురంగయ్య , జి మల్లేష్ ,అచ్చిని రమేష్, మధుసూదన్, మంగి శివకుమార్, మల్కిరెడ్డి మల్లారెడ్డి, అడప చంద్రమౌళి, కోడూరి సురేష్, ఎడెల్లి భాస్కర్, గుగ్గిళ్ళ శ్రీనివాస్, రాంరెడ్డి, డి.సాయన్న , చిట్టిబాబు, షరీఫ్, రవికాంత్, దుర్గాప్రసాద్, పేదూరి కృష్ణ గౌడ్, శివకుమార్, కౌశిక్ గౌడ్, కవిత, కనక లక్ష్మి ,వంజరి రవీందర్,రఘు, ప్రభాకర్ ముదిరాజ్, జమ్మిచెట్టి బాలరాజ్, ట్యూషన్ శేఖర్, సురేష్ గౌడ్, మిర్యాల రమేష్,యోగేష్ గౌడ్, వెంకటేశ్, సాయినాథ్ గౌడ్, కిరణ్, తదితరులతో పాటు పలు గణేష్ మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

## 'మిడ్జిల్ లో వరద నీరు కాలనీలకు రాకుండా శాశ్వత పరిష్కారం చేయాలి'

**ఇయ్యాల్టి న్యూస్, మిడ్జిల్, సెప్టెంబర్ 3 :** మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం మిడ్జిల్ మండలం నుండి వెల్జాల్ వెళ్లే రహదారిని అనుసరించి ఉన్న విజయ టౌన్షిప్ కాలనీముంపుకు గురై వరద నీరు ఇంళ్లలోకి చేరడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారని వెంటనే కాలనీలో వరద ముంపు సమస్యను పరిష్కరించి శాశ్వత పరిష్కారం చేయాలని స్థానిక బీజేపీ నాయకులు కోరారు. ఈ మేరకు మంగళవారం తాశీల్దార్ రాజు నాయక్ ను కలసి వినతిపత్రం అందజేశారు. కాలనీ పైనుంచి చెరువుల అలుగు ద్వారా వస్తున్న వరద నీటిని కాల్వలు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజేశ్వర్. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు తిరుపతి. కాలనీవాసులు పాల్గొన్నారు.



## జూనియర్ ఎన్టీఆర్ కు థ్యాంక్స్ చెప్పిన రేవంత్ రెడ్డి, నారా లోకేశ

**ఇయ్యాల్టి న్యూస్,హైదరాబాద్, సెప్టెంబర్ 3 :** భారీ వర్షాలతో అతలాకుతలం అయిన తెలుగు రాష్ట్రాలను ఆదుకునేందుకు టాలీవుడ్ ప్రముఖులు ముందుకొస్తున్న సంగతి తెలిసిందే. యంగ్ టైగర్ ఎన్టీఆర్ తన వంతుగా ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు రూ. 1 కోటి విరాళం ప్రకటించారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రి సహాయనిధులకు ఆయన ఈ విరాళాన్ని అందజేయనున్నారు. వరద బాధితులకు భారీ విరాళాన్ని ప్రకటించిన తారక్ కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏపీ మంత్రి నారా లోకేశ్ ధన్యవాదాలు తెలియజేశారు. విరాళం అందించిన మరో హీరో విష్వక్సేన్ కు కూడా రేవంత్, లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు.



## వరద బాధితులను అన్ని విధాలా ఆదుకుంటాం...

### మహబూబాబాద్ జిల్లా పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి



**ఇయ్యాల్టి న్యూస్, వరంగల్, సెప్టెంబర్ 3** : మహబూబాబాద్ జిల్లా సీరోల్ మండలం పురుషోత్తమయ గూడెం వద్ద ఆకేరు వాగు ఉధృతికి కొట్టుకుపోయిన హైలెవల్ వంతెనను, పంట పొలాలను మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి సీతక్క, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి సీఎం పర్యటించారు. అధికారులను అడిగి సీఎం వివరాలు తెలుసుకున్నారు. యువ శాస్త్రవేత్త అశ్విని, ఆమె తండ్రి మోతీలాల్ పయనిస్తున్న కారు కొట్టుకుపోయిన ప్రదేశాన్ని ముఖ్యమంత్రి పరిశీలించారు. వంతెన పునరుద్ధరణ పనులను వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తామని చెప్పారు.



## ఖమ్మంలో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్...

### పువ్వాడ అజయ్ కారు ధ్వంసం

**ఇయ్యాల్టి న్యూస్, ఖమ్మం, సెప్టెంబర్ 3** :ఖమ్మంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. వరద బాధితులను పరామర్శించేందుకు బీఆర్ఎస్ నేతలు హరీశ్ రావు, పువ్వాడ అజయ్ కుమార్, సబితా ఇంద్రారెడ్డి నగరంలోని బొక్కలగడ్డకు వెళ్లారు. అదే సమయంలో అక్కడ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు. ఇరు పార్టీలకు చెందిన నేతలు అక్కడ ఉండటంతో.... పరస్పరం దాడి చేసుకునే స్థాయికి పరిస్థితి చేరుకుంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణులు తమ తమ పార్టీలు, నేతలకు అనుకూలంగా పోటాపోటీ నినాదాలు చేశారు. రాళ్లు రువ్వుకున్నారు. ఈ రాళ్ల దాడిలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత పువ్వాడ అజయ్ కుమార్ కారు ధ్వంసమైంది. ఈ దాడిలో బీఆర్ఎస్ నాయకులకు గాయాలైనట్లుగా తెలుస్తోంది. ఒకరి కాలుకు తీవ్ర గాయం కావడంతో ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని ఇరువర్గాలను అదుపు చేశారు. మాజీ మంత్రులు హరీశ్ రావు, పువ్వాడ అజయ్ కుమార్, సబితా ఇంద్రారెడ్డి వాహనాలపై దాడి చేయడం కాంగ్రెస్ అసహనానికి నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ప్రజలకు సాయం చేయడం చేతగాక అండగా నిలుస్తామని హామీ ఇచ్చేందుకు వెళ్లిన నేతలను చూసి ఓర్వలేక దాడులకు పాల్పడ్డారని ధ్వజమెత్తారు. ప్రభుత్వం బాధితులను నిర్లక్ష్యం చేస్తే అండగా నిలవడమే మేం చేసిన తప్పా? అని ప్రశ్నించారు.

నేషనల్, ఇంటర్నేషనల్ , క్రైం, వైరల్ న్యూస్

ఇయ్యాలిటి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

బుధవారం 04 సెప్టెంబర్ 2024



# ఫ్లాట్‌గా ముగిసిన భారత స్టాక్ మార్కెట్లు




**ఇయ్యాల్టి న్యూస్, బిజినెస్, సెప్టెంబర్ 3:** భారత స్టాక్ మార్కెట్లు మంగళవారం ఫ్లాట్‌గా ముగిశాయి. ప్రపంచ మార్కెట్ నుంచి వచ్చిన మిశ్రమ సంకేతాలు, ఊతమిచ్చే అంశాలు లేకపోవడంతో సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. ఇటీవల వరుసగా సూచీలు సరికొత్త గరిష్ఠాలను తాకుతూ ముందుకు సాగాయి. అయితే ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటించారు. సెన్సెక్స్ 4.40 పాయింట్ల స్వల్పలాభాలతో 82,555 వద్ద, నిఫ్టీ 25,279 పాయింట్ల వద్ద స్థిరపడింది. బీఎస్ఈలోని 2,011 షేర్లు లాభాల్లో, 1,925 షేర్లు నష్టాల్లో ముగియగా, 118 షేర్లలో ఎలాంటి మార్పు లేదు.

సెన్సెక్స్ 30 స్టాక్స్‌లో ఐసిఐసిఐ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, టైటాన్, నెస్లే, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, విప్రో, ఎస్‌బీఐ, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎల్ అండ్ టీ, కోటక్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్ టాప్ గెయినర్లుగా, బజాజ్ ఫైనాన్స్, ఇన్ఫోసిస్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, హెచ్‌సీఎల్ టెక్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్ టాప్ లూజర్లుగా నిలిచాయి. ఎన్ఎస్ఈ సూచీలలో నిఫ్టీ ఫిన్ సర్వీస్, నిఫ్టీ ఫార్మా, నిఫ్టీ ప్రైవేట్ బ్యాంక్‌లు భారీగా లాభపడ్డాయి. నిఫ్టీ ఆటో, నిఫ్టీ ఐటీ, నిఫ్టీ మెటల్, నిఫ్టీ రియాల్టీ నష్టాల్లో ముగిశాయి.

## రేప్ చేస్తే మరణశిక్ష.. "అత్యాచార నిరోధక బిల్లు"కి బెంగాల్ అసెంబ్లీ ఆమోదం..



**ఇయ్యాల్టి న్యూస్, వెస్ట్ బెంగాల్, సెప్టెంబర్ 3:** కోల్‌కతా అత్యాచార ఉదంతం దేశవ్యాప్తం ఆందోళనకు కారణమైంది. 31 ఏళ్ల ట్రైనీ పీజీ వైద్యురాలు ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో నైట్ డ్యూటీ చేస్తున్న సమయంలో ఆమెపై దారుణంగా అత్యాచారం, హత్య జరిగింది. ఈ ఘటన కారణంగా ఇప్పటికే వెస్ట్ బెంగాల్‌లో నిరసన, ఆందోళన కార్యక్రమాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా సీఎం మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) సర్కారుకు ఈ ఘటన మాయని మచ్చగా మారింది. ప్రభుత్వం, పోలీసుల వైఫల్యంపై కలకత్తా హైకోర్టు కూడా మండిపడి ఈ కేసుని సీబీఐకి అప్పగించింది. ఇదిలా ఉంటే, వరసగా ప్రతిపక్షాల నుంచి ఎదురవుతున్న విమర్శల నుంచి తప్పించుకునేందుకు "అత్యాచార నిరోధక బిల్లు"ని మమతా సర్కార్ ఈ రోజు బెంగాల్ అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. అపరాజిత స్త్రీ మరియు పిల్లల బిల్లు (పశ్చిమ బెంగాల్ క్రిమినల్ చట్టాలు మరియు సవరణ) బిల్లు, 2024కి ప్రతిపక్షాలు కూడా మద్దతు ఇవ్వడంతో ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. అత్యాచార దోషుల చర్యలు బాధితురాలి మరణానికి దారి తీస్తే మరణశిక్ష విధించేలా ఈ కొత్త బిల్లు రూపొందించబడింది. అయితే, ఈ బిల్లు క్రిమినల్ చట్టం కిందికి వస్తుంది, ఇది ఉమ్మడి జాబితాలో ఉంది కాబట్టి చట్టానికి రాష్ట్రపతి ఆమోదం తప్పనిసరి, ఈ చట్టంపై గవర్నర్‌తో త్వరగా సంతకం చేయించాలని బీజేపీ నేత, ప్రతిపక్ష నేత సువేందు అధికారిని కోరారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టుల విషయంలో మన రాష్ట్రం మూడవ స్థానంలో ఉంది, సువేందు అధికారి బిల్లుకు మద్దతు ఇచ్చిన తర్వాత తృణమూల్ చీఫ్ అన్నారు. బీజేపీ నేత సువేందు అధికారి మాట్లాడుతూ.. రేపిస్టులకు కఠినమైన శిక్షలకు తాను ఎప్పుడూ మద్దతు ఇస్తానని చెప్పారు.

## మహిళతో ఎస్ఐ, కానిస్టేబుల్ ఎఫైర్...
## రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న భర్త.. చివరకు ఏం జరిగిందంటే...?



**ఇయ్యాల్టి న్యూస్, క్రైం, సెప్టెంబర్ 3:** వివాహేతర సంబంధాలు నిండు ప్రాణాలను బలి తీసుకుంటున్నాయి. సమాజంలో ఇలాంటివి నిత్యం జరుగుతున్నప్పటికీ మనుషుల్లో ఏమాత్రం మార్పు రావాడం లేదు.. కేసులు అవుతున్నా పెద్దగా పట్టించుకోవడం లేదు.. వివాహేతర సంబంధం మానుకోవాలని పలుమార్లు హెచ్చరించినా.. భార్య వినేలేదు.. దీంతో భర్త భార్యను హత్యచేశాడు.. చివరకు పోలీసులు అరెస్టు చేసి విచారించగా.. షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి.. ఆమెతో అక్కడ పనిచేస్తున్న ఎస్ఐ వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని.. తెలియడంతో అధికారులు అతన్ని సస్పెండ్ చేశారు.. అంతేకాకుండా.. అంతకుముందు కానిస్టేబుల్ కూడా ఆమెతో అక్రమ సంబంధం పెట్టుకున్నట్లు తెలిసి.. అతడిని కూడా సస్పెండ్ చేశారు.. ఈ ఘటన తమిళనాడులోని కళ్లకురిచ్చి జిల్లా, ఉలుందర్‌పేట పక్కనే ఉన్న పిల్లూరులో చోటుచేసుకుంది.స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కళ్లకురిచ్చి జిల్లా, ఉలుందర్‌పేట పక్కనే ఉన్న పిల్లూరులో దంపతులు అశోక్ (35), రమణి, 32 నివసిస్తున్నారు.. ఈ క్రమంలో వివాహేతర సంబంధం నేపథ్యంలో ఇద్దరి మధ్య గొడవజరిగింది.. గత నెల 19న ఆమెను భర్త అశోక్ హత్య చేసి పారిపోయాడు.. దీంతో ఉతక్కల్ పోలీసులు అశోక్‌ను అదుపులోకి తీసుకుని విచారించారు. పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో.. భార్య రమణి.. తిరునావలూరులో పనిచేస్తున్న సబ్ ఇన్‌స్పెక్టర్ నందగోపాల్‌తో వివాహేతర సంబంధం ఏర్పరుచుకుందని తెలిపాడు.. మానుకోవాలని చెప్పినందుకు చంపేస్తానని బెదిరించాడని తెలిపాడు.. ఇదే విషయంపై భార్యను నిలదీయగా ఇద్దరి మధ్య గొడవ జరగిందని.. దీంతో హత్య చేసినట్లు అశోక్ తెలిపాడు. అంతకుముందు కూడా రమణికి పలువురితో సంబంధాలున్నట్లు తెలిపాడు..

## "ఏది కావాలంటే అది చేయండి, కానీ పెళ్లి చేసుకోకండి"..
### కంటతడి పెట్టిస్తున్న వ్యక్తి ఆత్మహత్య..



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 3:** భార్య, ఆమె కుటుంబ సభ్యులు పెడుతున్న వేధింపులు తాళలేక ఒక వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తాను ఆత్మహత్య చేసుకుంటున్న వీడియోని రికార్డ్ చేశాడు. ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. తాను పెళ్లి వల్ల ఎంత నరకం అనుభవించానే విషయాన్ని చెబుతూ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కంటనీరు తెప్పిస్తోంది. "దునియా మే కుచ్ భీ కర్ లేనా, పర్ షాదీ మత్ కర్నా (జీవితంలో మీకు ఏది కావాలంటే అది చేయండి, కానీ పెళ్లి చేసుకోకండి)" అని పేర్కొంటూ ఎప్పటికీ పెళ్లి చేసుకోవద్దని కోరుతూ ఆ వ్యక్తి తీవ్ర చర్యకి పాల్పడే ముందు వీడియోను రికార్డ్ చేశాడు. ఈ ఘటన ఉత్తర్ ప్రదేశ్‌లోని బులంద్ షహర్‌లోని నర్సైన ప్రాంతంలో చోటు చేసుకుంది. బాధితుడిని జగ్జిత్ సింగ్ రాణాగా గుర్తించారు. ఒక ఫ్లాట్‌లో ఒంటరిగా ఉంటూ, మెడికల్ సప్లై వ్యాపారం చేస్తున్నుడు. భార్య, అత్తామామల వేధింపులతో తీవ్ర మనస్తాపానికి గురై అతను ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆత్మహత్యకు ముందు తన మొబైల్ ఫోన్‌లో రెండు వీడియోలు రికార్డ్ చేశారు. వీడియోలో.. జగ్జిత్ తన అత్తమామల వల్ల ప్రాణహాని ఉందని, వారు తనను బలవంతంగా ఆత్మహత్యకు పాల్పడేలా చేస్తున్నారని ఆరోపించారు. మూడు నిమిషాల నిడివి కలిగిన వీడియోలో తన బులంద్ షహర్ జిల్లాలో ఓ గ్రామంలో తన అత్తామమాలు నివాసం ఉంటున్నారని పేర్కొన్నాడు. తాను అన్నీ తెలిసే ఈ చర్యకు పాల్పడుతున్నానని, వాట్సాప్ ద్వారా వీడియో పంపుతున్నానని చెప్పాడు. "భార్య, అత్తామామల వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకుంటున్నాను' అని వీడియోలో పేర్కొన్నాడు. వారు పెట్టే వేదనను వర్ణించలేనని చెప్పారు. "వాళ్లకి వాటా ఇవ్వను, నా మోహం చూపించను" అని బాధతో చెప్పారు. జగ్జిత్ సింగ్ రాణా మరణానికి ముందు ఎంత ఒత్తిడికి లోనయ్యాననే విషయాన్ని ఈ వీడియో వెల్లడించింది. ఆ వ్యక్తులకు తన మోహాన్ని చూపించొద్దని, పోలీసులు-అధికార యంత్రాంగం తన అంత్యక్రియలు చేయాలని ఆయన అభ్యర్థించారు. రెండో వీడియోలో రాణా ఉరివేసుకోవడం కనిపిస్తుంది. "జీవితంలో మీకు ఏది కావాలంటే అది చేయండి , కానీ పెళ్లి చేసుకోకంది..జైశ్రీరాం" అంటూ జీవితాన్ని ముగించాడు. ఈ కేసుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నిందితులపై చర్యల తీసుకునే ముందు సింగ్ కుటుంబీకుల ఫిర్యాదు కోసం ఎదురుచూస్తున్నారు.

## బ్రూనై లో ప్రధాని మోదీ పర్యటన..ఘన స్వాగతం పలికిన క్రౌన్ ప్రిన్స్



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 3:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేడు మంగళవారం బ్రూనై దేశానికి చేరుకున్నారు. మోదీకి ఆ దేశ క్రౌన్ ప్రిన్స్, హిస్ రాయల్ హైనెస్ ప్రిన్స్ హాజీ అల్-ముహతాదీ బిల్లాహ్ ఘన స్వాగతం పలికారు. ఇక, తన పర్యటనలో, సుల్తాన్ హాజీ హసనల్ బోల్కియాతో పాటు బ్రూనై రాజ కుటుంబ సభ్యులతో ప్రధాని చర్చించారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఇరు దేశాల మధ్య ఉన్న 40 ఏళ్ల దౌత్య సంబంధాలను ఈ టూర్ లో బలోపేతం చేసుకోనున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ తన ట్వీట్‌లో "బ్రూనై దారుస్సలాంలో అడుగుపెట్టాను.. ఇరు దేశాల మధ్య బలమైన సంబంధాల కోసం ఎదురు చూస్తున్నాం.. ముఖ్యంగా వాణిజ్య, సాంస్కృతిక సంబంధాలను పెంచడంలో ఈ పర్యటన ఎంతో ముఖ్యమైంది అన్నారు. అలాగే, భారతదేశం- బ్రూనై దేశాల మధ్య 40 సంవత్సరాల దౌత్య సంబంధాలను జరుపుకుంటున్నాయి. ఈ విషయాన్ని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఎక్స్ వేదికగా పోస్ట్‌లో తెలిపారు.

## అరవింద్ కేజ్రీవాల్‌కు మళ్లీ షాక్.. సెప్టెంబర్ 11 వరకు కస్టడీ పొడిగింపు..!



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, సెప్టెంబర్ 3:** ఢిల్లీ మద్యం పాలసీ కేసుకు సంబంధించి సీబై దాఖలు చేసిన చార్జిషీట్‌ను ఢిల్లీ హైకోర్టు పరిగణలోకి తీసుకుంది. ఈ మేరకు సీఎం అరవింద్ కేజ్రీవాల్‌తో పాటు దుర్గేష్ పాఠక్‌లకు సమన్లను జారీ చేసింది. అలాగే, ఈ కేసు సెప్టెంబర్ 11వ తేదీన విచారణ జరుగనుంది. ఢిల్లీ ఎక్సైజ్ కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆప్ మాజీ కమ్యూనికేషన్ ఇన్‌ఛార్జ్ విజయ్ నాయర్‌ను రిలీజ్ చేస్తూ ఢిల్లీ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. నిన్న (సోమవారం) ఆయనకు కోర్టు బెయిల్‌ను మంజూరు చేసింది. అయితే, ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో మార్చి 21వ తేదీన ఎన్ ఫోర్స్ మెంట్ (ఈడీ) అరెస్టు చేసింది. మనీలాండరింగ్ కేసులో జూన్ 20న ట్రయల్ కోర్టు బెయిల్ మంజూరు చేయగా.. ఆ బెయిల్ పై స్టే ఇస్తూ.. ఢిల్లీ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది. జులై 14వ తేదీన ఈడీ కేసులో సుప్రీంకోర్టు బెయిల్‌ను ఇవ్వగా.. సుప్రీంకోర్టును ఆశ్రయించే ముందే సీబీఐ ఆయనను అదుపులోకి తీసుకుంది. ప్రస్తుతం సీబీఐ కేసులో అరవింద్ కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీపై తిహార్ జైలులో ఉండిపోయారు.

## రాహుల్, ఖర్గేతో జారండ్ సీఎం హేమంత్ సోరెన్ భేటీ



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, సెప్టెంబర్ 3:** కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీతో జార?ండ్ సీఎం హేమంత్ సోరెన్ మంగళవారం ఢిల్లీలో సమావేశమయ్యారు. తాను కాంగ్రెస్ అగ్రనేతలను మర్యాదపూర్వకంగా కలిశానని, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఇరు పార్టీలు త్వరలో చర్చలు ప్రారంభిస్తాయని జార?ండ్ సీఎం హేమంత్ సోరెన్ తెలిపారు. ఖర్గే, రాహుల్ గాంధీతో భేటీ అనంతరం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. తాను వీరిని కలవాలని ఎప్పటినుంచో అనుకుంటున్నానని, ఇది కేవలం మర్యాదపూర్వక భేటీ మాత్రమేనని చెప్పారు. రానున్న జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోటీ చేయడంపై తాము చర్చిస్తామని తెలిపారు. తాము పూర్తి బలంతో జారండ్ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నామని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు షాక్ ఇచ్చిన యోగి సర్కార్..
### ఆస్తుల వివరాలు వెల్లడిస్తేనే జీతాలు!



**ఇయ్యాల్టి న్యూస్, యూపీ, సెప్టెంబర్ 3:** ప్రభుత్వ ఉత్తర్వులు, రిమైండర్‌లు ఉన్నప్పటికీ మానవ్ సంపద పోర్టల్‌లో తమ ఆస్తుల వివరాలను ఇవ్వని యూపీలోని 2 లక్షల 44 వేల 565 లక్షల మంది ఉద్యోగులకు జీతాలు చెల్లించలేదు. వీరికి ఆగస్టు నెల జీతం నిలిచిపోయింది. కొత్త ఆర్డర్ ప్రకారం, ఉద్యోగులు ఆగస్టు 31 లోగా మానవ సంపద పోర్టల్‌లో తమ చర, స్థిరాస్తుల వివరాలను అప్‌లోడ్ చేయాలి. శాఖల నివేదికల ఆధారంగా.. 2,44,565 మంది ఉద్యోగులు చివరి తేదీ దాటినా ఉత్తర్వులను పాటించలేదు. దీని కారణంగా వారి జీతాలు నిలిచిపోయాయి. యూపీలోని ప్రభుత్వ విభాగాల్లో 8 లక్షల 46 వేల 640 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఐఏఎస్, పీసీఎస్ తరహాలో తమ ఆస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఆగస్టు 31లోగా అందజేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్ సింగ్ ముందుగానే.. అన్ని శాఖలకు లేఖ రాశారు. వివరాలు ఇవ్వకుంటే జీతం నిలిపివేస్తామని ఆదేశాలు ఇచ్చారు.

## అరేబియా సముద్రంలో హెలికాప్టర్ ఎమర్జెన్సీ ల్యాండింగ్..
### ముగ్గురు సిబ్బంది మిస్సింగ్




**ఇయ్యాల్టి న్యూస్, గుజరాత్, సెప్టెంబర్ 3:** గుజరాత్‌లోని పోరుబందర్ తీరం వద్ద విషాదం చోటుచేసుకున్నది. అరేబియా సముద్రంలో భారతీయ నౌకాదళానికి చెందిన అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్ కూలింది. రెస్క్యూ కోసం వెళ్లిన ఆ హెలికాప్టర్ కూలిన ఘటనలో ముగ్గురు సిబ్బంది గల్లంతు అయ్యారు. ఒకరి మృతదేహాన్ని గుర్తించారు. మోటార్ ట్యాంకర్ హరి లీలా నౌక వద్దకు రెస్క్యూ చేసేందుకు ఆ హెలికాప్టర్ వెళ్లింది. అయితే ఆ సమయంలో హార్డ్ ల్యాండింగ్ జరిగినట్లు అనుమానిస్తున్నారు. దీంతో ఐసీజీ సిబ్బంది రంగంలోకి దిగింది. నాలుగు నౌకలు, రెండు విమానాల ద్వారా సెర్చ్ ఆపరేషన్ చేపడుతున్నారు. సోమవారం రాత్రి 11 గంటలకు ఏఎల్‌హెచ్ రెస్క్యూ ఆపరేషన్‌కు వెళ్లింది. కొన్ని రోజుల క్రితమే ఆ హెలికాప్టర్ గుజరాత్‌లో వరదల్లో చిక్కుకున్న 67 మందిని రక్షించింది.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
04
బుధవారం 04 సెప్టెంబర్ 2024

చూసి ముర్వాలే

# యువ మహిళలలకు ఉపాసన అదిరిపోయే ఆఫర్..

## మీ బిజినెస్‌లలో నేను పెట్టుబడులు తాను..



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 3:ఉపాసన రామ్ చరణ్ భార్యగానే కాక అపోలో సంస్థల ప్రతినిధిగా, వ్యాపారవేత్తగా గుర్తింపు తెచ్చుకుంది. అపోలోలో కీలక బాధ్యతలు పోషిస్తూ అపోలోని విస్తరించడమే కాక, మరి కొన్ని కొత్తరకాల బిజినెస్ లు ప్రారంభించి, పలు బిజినెస్ లలో పెట్టుబడులు పెట్టింది. ముఖ్యంగా ఉపాసన హెల్త్ కేర్ రంగంపైనే ఎక్కువ ఫోకస్ చేస్తుంది. తాజాగా ఉపాసన యువ మహిళలకు అదిరిపోయే ఆఫర్ ఇచ్చింది.ఉపాసన ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ కాలేజీలో ఓ ఈవెంట్లో పాల్గొనగా అక్కడ మాట్లాడుతూ.. ఎవరైతే హెల్త్ కేర్ రంగంలో బిజినెస్ చేయాలనుకుంటున్నారో అలాంటి యువ మహిళల కోసం నేను చూస్తున్నాను. నేను మీ కో ఫౌండర్ అవుతాను, నేను మీ పార్ట్నర్ అవుతాను. మేము మీకు హెల్ప్ చేస్తాము ఇండియాలో హెల్త్ కేర్ సిస్టంని చేంజ్ చేయడానికి అని తెలిపింది.




## గ్లామర్ గేట్లు ఎత్తేసిన శ్రద్ధా శ్రీనాథ్... థాయ్‌లాండ్‌లో అందాల రచ్చ రచ్చే

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 3: శ్రద్ధా శ్రీనాథ్ అంటే ట్రెడిషనల్ రోల్స్ చేసే హీరోయిన్ అని పేరు ఉంది. అయితే, ఇప్పుడు ఆవిడ గ్లామర్ గేట్లు ఓపెన్ చేశారు. స్విమ్ సూట్ వేసి అందాలతో రచ్చ రచ్చ చేస్తున్నారు.

## బికినీలో హాట్ ఫోటోషూట్ చేసిన ప్రగ్యా జైస్వాల్..న్యూడ్ మేకప్ లుక్‌లో అదిరిపోయిందిగా

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 3: హీరోయిన్ ప్రగ్యా జైస్వాల్ తన లేటెస్ట్ ఫోటోలను ఇన్?స్టాలో షేర్ చేసింది. బికినీలో హాట్ ఫోటోషూట్ చేసి అభిమానులకు ట్రీట్ ఇచ్చింది.







## మోడ్రన్ ఎల్లోరా శిల్పంలా ఫోజులిచ్చిన హన్సిక మోత్వానీ.. హాట్ లుక్స్?తో చంపేస్తూ

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 3: హీరోయిన్ హన్సిక మోత్వానీ తన లేటెస్ట్ ఫోటోలను ఇన్?స్టాలో షేర్ చేసింది. ఈ ఫోటోల్లో హన్సిక హాట్?గా కనిపించింది.

## థాయ్ బీచ్ లో పాలరాతి శిల్పంలా..బికినీలో పాయల్ అందాల అరాచకం


ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 3: హాట్ బ్యూటీ పాయల్ రాజ్ పుత్ మరోసారి తన గ్లామర్ తో కుర్రాళ్ల మతిపోగొట్టింది. థాయ్ లాండ్ బీచ్ లో అందాల కనువిందు చేస్తూ ఆకట్టుకుంది. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.





## తెలుగు రాష్ట్రాలకు బాలకృష్ణ భారీ విరాళం.. ఎంతంటే..?

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 3:రెండు తెలుగు రాష్ట్రాల్లో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో పలు ప్రాంతాలను వరదలు ముంచెత్తాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో వరద బాధితులను ఆదుకునేందుకు సినీ, రాజకీయ ప్రముఖులు ముందుకు వస్తున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సహాయ నిధికి తమ వంతు సాయం చేస్తున్నారు. ఇప్పటికే ఆయ్ మూవీ యూనిట్, కల్కి నిర్మాతలు, ఎన్టీఆర్, విశ్వక్ సేన్, దర్శకుడు త్రివిక్రమ్.. పలువురు సినీ ప్రముఖులు సాయం అందించారు. "50 ఏళ్ళ క్రితం మా నాన్నగారు నా నుదుటిన దిద్దిన తిలకం ఇంకా మెరుస్తూనే ఉంది, 50 ఏళ్ల నుంచి నా నట ప్రస్థానం సాగుతూనే ఉంది-వెలుగుతూనే ఉంది. తెలుగు భాష ఆశీస్సులతో, తెలుగుజాతి అభిమాన నీరాజనాలతో పెనవేసుకున్న బంధం ఇది. ఈ రుణం తీరనిది. ఈ జన్మ మీకోసం.. మీ ఆనందం కోసం. నా ఈ ప్రయాణంలో సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ప్రస్తుతం తెలుగు నేలను వరద ముంచెత్తుతోంది. ఈ విపత్కర పరిస్థితుల్లో బాధాతప్త హృదయంతో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.50 లక్షలు., తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.50 లక్షలు నా బాధ్యతగా బాధిత ప్రజల సహాయార్థం విరాళంగా అందిస్తున్నాను అని ప్రకటించారు. రెండు రాష్ట్రాలలో మళ్ళీ అతి త్వరలోనే సాధారణ పరిస్థితులు నెలకొనాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను." అని బాలకృష్ణ తెలిపారు.



## 'సింబ' వస్తున్నాడు.. మోక్షజ్ఞపై ప్రశాంత్ వర్మ ఆసక్తికర ట్వీట్..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 3:బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ సినీ ఎంట్రీ ఫిక్స్ అని ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో సినిమా రాబోతుందని గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే మోక్షజ్ఞ కొత్త లుక్స్ బయటకు వచ్చి వైరల్ అయ్యాయి, మోక్షజ్ఞ సత్యానంద్ వద్ద నటనలో ట్రైనింగ్ తీసుకుంటున్నాడని చెప్పారు. దీంతో బాలయ్య తనయుడు మోక్షజ్ఞ హీరో ఎంట్రీ కోసం అంతా ఎదురుచూస్తున్నారు. తాజాగా ప్రశాంత్ వర్మ చేసిన ట్వీట్ వైరల్ గా మారింది. సింహం తన కొడుకు సింబని పరిచయం చేస్తున్న యానిమేటెడ్ సినిమా ఫోటో షేర్ చేసి.. సింబ వస్తున్నాడు, ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ లోకే వస్తున్నాడు అని పోస్ట్ చేసాడు. బాలయ్యని అందరూ సింహంతో పిలుస్తారని తెలిసిందే. సింహం తనయుడు సింబ మోక్షజ్ఞ అని అర్థం వచ్చేలా ప్రశాంత్ వర్మ ఈ ట్వీట్ చేసాడని ఫ్యాన్స్ వైరల్ చేస్తున్నారు.దీంతో మోక్షజ్ఞ హీరో ఎంట్రీ ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ లో ఉండబోతుందని తెలుస్తుంది. మరి అది ప్రశాంత్ వర్మ దర్శకత్వంలోనే ఉంటుందా అనేది చూడాలి. మొత్తానికి బాలయ్య తనయుడు మోక్షజ్ఞ ఎంట్రీ పై ఇండైరెక్ట్ గా ప్రశాంత్ వర్మ క్లారిటీ ఇచ్చాడు.

PUBLISHED AND PRINTED BUY K.RAKESH. ON BEHALF OF RRR MEDIA ..Editor : **RR RATHNA**, Address.Patel Nagar Chowrastha, Amberpet, Hyderabad,Telangana - 500013.
**RNI NO. T/TG/2024/ 1093** ..Mobile No : 7013794396, 9949152838 ,Website : www.eyyaltynews.comEMAIL ..ramannews9@gmail.com.